www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 21 మార్చి 2024
5
కాకినాడ



ఎన్నికల కోసం హెల్ప్ లైన్ సెంటర్



ప్రజాశక్తి - కాకినాడ


మే 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ నిర్వహణపై బుధవారం ఆయన ఎన్నికల అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 24 గంటలూ పనిచేసే మూడు షిఫ్టులలో 12 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. సిటీ నియోజకవర్గ పరిధిలో ఏమైనా ఫిర్యాదులు ఉన్నా సందేహాలు ఉన్నా హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 0884-2349400కు సమాచారం అందజేయవచ్చునని ఆయన తెలిపారు.

టార్గెట్ పిఠాపురం

- పవన్ పోటీతో అప్రమత్తమైన వైసిపి
- కీలక నేతలకు బాధ్యతలు అప్పగింత
- గెలుపే లక్ష్యంగా జనసేన కసరత్తులు
- వ్యూహ, ప్రతివ్యూహాల్లో నేతలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికలు దగ్గర పడే కొలది కాకినాడ జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుండడంతో ఇక్కడి రాజకీయాలు ఆసక్తిగా మారాయి. సీనియర్ నాయకురాలు వంగా గీత, పవన్ కళ్యాణ్ మధ్య పోటీ నెలకొనడంతో రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాఫిక్ గా మారింది. దీంతో అటు అధికార వైసిపి, ఇటు కూటమి నేతలు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌ను ఓడించే లక్ష్యంగా అధికార పార్టీ ప్రణాళికలు వేస్తోంది. ఈ నియోజకవర్గంపై ప్రత్యేక ఫోకస్‌ను పెట్టింది. ప్రతిష్టాత్మకంగా తీసుకుని పని చేసేందుకు సిద్ధమవుతోంది. సామాజికవర్గాల వారీగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు, పరిస్థితులను సానుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నాలను ప్రారంభించింది. ఈ నియోజకవర్గంలో 90 వేలకు పైగా కాపు సామాజిక వర్గ ఓటర్లు ఉండడంతో వాటిపైనే ఆశలు పెట్టుకున్న పవన్ కళ్యాణ్ ఇక్కడ పోటీపై ఆసక్తిని చూపుతున్నారు. భారీ మెజా రిటీతో విజయం సాధించాలనే లక్ష్యంగా శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తు న్నారు. ఆయనకు ధీటుగా వైసిపి కూడా అన్ని సామాజిక వర్గాలను ఆకర్షించేలా ప్రయత్నాలను ప్రారంభించింది.



రంగంలోకి కీలక నేతలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గట్టి పోటీ ఇవ్వనున్న నేపథ్యంలో వైసిపి తన ప్లానింగ్‌లో మరిన్ని మెరుగులు దిద్ది వ్యూహా త్మకంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. పవన్‌పై ప్రత్యర్థులను ప్రయో గించాలని ఆ పార్టీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో మండలాల వారీగా ఇన్‌ఛార్జులను నియమకం చేపట్టింది. ఈ నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలా లుండగా అధిష్ఠానం సూచనలతో ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్‌రెడ్డి రంగంలోకి దిగారు.గొల్లప్రోలు మండలానికి మాజీ మంత్రి కురసాల కన్నబాబును, యు.కొత్తపల్లి మండలానికి మంత్రి దాడిశెట్టి రాజాలను ఇన్‌ఛార్జులుగా నియమించారు. పిఠాపురం మండలానికి మిథున్ రెడ్డి బాధ్యతలు చూసేలా ప్రణాళికను రూపొందించారు. దాని తోడు నియోజకవర్గ కాపు నాయకుల కోసం ముద్రగడను రంగంలోకి దింపారు. ఇప్పటికే ఆయన గొల్లప్రోలులో కొంతమంది ముఖ్య నాయకులతో రహస్యంగా సమావేశం అయ్యారు. ఎన్నికల వ్యూహాలను అమలు చేసేందుకు కాకినాడ సిటీ అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు కూడా సన్నద్ధం అవు తున్నారు. రెండు రోజుల క్రితం యు.కొత్తపల్లి మత్స్యకార నాయకులతో దాడిశెట్టి రాజా భేటీ అయ్యారు.

భారీ అంచనాలతో పవన్

గత ఎన్నికల్లో భీమవరం, గాజువాక నుంచి పోటీ చేసి ఓటమి చవిచూసిన పవన్ కళ్యాణ్ ఈసారి పిఠాపురంపైన ఎక్కువగా ఆశలు పెట్టుకున్నారు. ఎలాగైనా గెలుపే లక్ష్యంగా తనదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నారు. దీంతో ఆయన ఈ నియోజకవర్గంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. లక్ష ఓట్ల మెజారిటీ రావాలని కేడర్‌కు పిలుపునిచ్చారు. తాజాగా మంగళవారం మంగళగిరిలో జరిగిన నియోజకవర్గ నాయకుల భేటీలో ఈ అంశంపై చర్చించినట్లు సమాచారం. కొంతమంది టిడిపి, వైసిపి నాయకులు పవన్ సమక్షంలో ఆ పార్టీ కండువాలు కప్పుకున్నారు. వారిని ఉద్దేశించి పవన్ మాట్లాడారు. దేశంలోనే పిఠాపురం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని చెప్పుకొచ్చారు. నియోజ కవర్గంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళతానని తెలిపారు. ఇదే సందర్భంలో వైసిపి అభ్యర్థి వంగా గీతపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో ఆమె పిఆర్‌పి ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టారని, భవిష్యత్తులో వైసిపిని వీడి జనసేనలోకి రావాలని కోరుకుంటు న్నానన్నారు. దీనిపై హుటాహుటిన స్పందించిన వంగా గీత 2009 కంటే ముందు నుంచే నేను రాజకీయాల్లో ఉన్నానని, 2009లో చిరంజీవి నాకు అవకాశం ఇచ్చారన్నారు. పవన్ కళ్యాణ్ కోసమే ఎన్నికలు జరుగుతున్నాయని, అది వంగా గీత మెజారిటీ కోసం కౌంటర్ ఇచ్చారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు నాకే ఉంది. పిలిస్తే పలికే నాకే ప్రజలు గెలిపిస్తారన్నారు. ఇదిలా ఉండగా ఈనెల 28న నియోజకవర్గానికి రానున్న ఆయన మూడు రోజులపాటు పర్యటనలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం కానున్నారు. మరోవైపు టిడిపి నేత వర్మ కూడా మద్దతు పలకడంతో మిగిలిన వర్గాల ఓటర్లను కూడా ఆకట్టుకునేందుకు పవన్ సిద్ధపడుతున్నారు.

చేరికలపై ప్రధాన దృష్టి

మంగళవారం కొంతమంది వైసిపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు జనసేన కండువాలు కప్పుకోగా ఈ నేపథ్యంలో జనసేన నాయకులను వైసిపి టార్గెట్ చేస్తుంది. గతంలో జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా పనిచేసిన మాకినీడి శేషుకుమారి, ఆమె అను చరులు వైసిపిలో బుధవారం చేరారు. సిఎం జగన్ సమక్షంలోనే ఆమె వైసిపి కండువా కప్పుకున్నారు. చేరికలు అనంతరం సీఎం జగన్ వంగా గీత, ముద్రగడ పద్మనాభంలతో భేటీ అయ్యారు. స్థానిక రాజకీయ పరిస్థి తులు, గెలుపు ఓటముల అంచనాలపై చర్చించినట్లు సమాచారం.



కాకినాడలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు



కోటనందూరులో పిడుగు పాటుకు కాలుతున్న దహనం

జిల్లాలో పలు చోట్ల వర్షం

- నీట మునిగిన రహదారులు
- మామిడి, జీడిమామిడి రైతుల గగ్గోలు
- సముద్రంలో మూడు బోట్లు గల్లంతు

ప్రజాశక్తి - యంత్రాంగం

అల్పపీడన ద్రోణి ప్రభావంతో బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. వర్షం వల్ల పలు ప్రాంతాలు జలమయం కాగా, మరికొన్ని ప్రాంతాల్లో మామిడి, జీడిమామిడి పంటకు తీవ్ర నష్టం చేకూర్చింది. సముద్రంలో మూడు బోట్లు గల్లంతు అయ్యాయి. అయితే 12 మంది మత్స్యకారులు సురక్షి తంగా ఒడ్డుకు చేరుకున్నారు. **కాకినాడ** కాకినాడ నగరంలో ఆకస్మికంగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతోపాటు వడగళ్ల వాన కూడా కురవడంతో నగరవాసులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. జగన్నాధపురం సామా పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న భారీ వృక్షం ఈదురు గాలులకు కూలిపోవడంతో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. **కరప** తుఫాను ప్రభావంతో బుధవారం సాయంత్రం సముద్రంలో వేటలవేటకు వెళ్లిన మత్స్యకారుల బోట్లు గల్లంతయ్యాయి. ఈ ప్రమాదంలో మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఈ ప్రమాదా నికి సంబంధించిన వివరాలు..మండలంలోని ఉప్పలంక గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్రంలో వేట వేటకు వెళ్లారు. అయితే బుధవారం సాయంత్రం సముద్రంలో ఒక్కసారిగా ఉప్పెనరావడంతో మత్స్యకారుల బోట్లు గల్లంతయ్యాయి. ఈ ప్రమాదంలో 12 మంది మత్స్యకారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని, అయితే గ్రామానికి చెందిన మల్లాడి నూకరాజు, రేకాడ అగ్ని, కోలాట తాతారావులకు చెందిన బోట్లు సముద్రంలో గల్లంతయ్యాయని సర్పంచ్ బొమ్మిడి నవీన్ సతీష్ తెలిపారు. ఒక్కో బోటు విలువ రూ.4 లక్షల వరకూ ఉంటుందని వివరించారు. **సామర్లకోట** సామర్లకోట పట్టణ, మండల పరిధిలో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో పట్టణంలోని పూడికపోయిన మున్సిపల్ డ్రైన్లు కాలువలు వర్షం నీటితో పొంగిపొర్లాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అకాల వర్షం కారణంగా మామిడి కాయలు రాలిపోయి తమకు నష్టం వాటిల్లిందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. **గండేపల్లి** మండలంలో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం కురిసింది. దీంతో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పలుచోట్ల రోడ్లు చెరువులను తలపించేలా తయారయ్యాయి. రబీ సాగులో కోతలు ప్రారంభం కావడంతో అక్కడక్కడా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది. ఈ వర్షం వల్ల ధాన్యం రాసులు నీట పాలైయింది. మామిడి, జీడి మామిడి రైతులకు నష్టాన్ని మిగిల్చింది. **కోటనందూరు** కోటనందూరు గ్రామంలో బుధవారం ఉరుములు మెరుపులు, పెనుగాలులతో వర్షం కురిసింది. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన గొంప చిన్న గజ్జియ్యకు చెందిన వరి కుప్పపై పిడుగు పడింది. దీంతో వరి కుప్ప పూర్తిగా దహనం అయ్యింది. సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ధాన్యం కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. **జగ్గంపేట** అకాలవర్షంతో రైతులు గగ్గోలు పెట్టారు. వర్షంతో కూడిన వడగళ్ల వానతో జీడి మామిడి, మామిడి రైతులు లబోదిబోమనే పరిస్థితి ఏర్పడింది. మరో 10, 15 రోజుల్లో పంట రైతుల చేతికొచ్చే సమయంలో కురిసిన వడగళ్ల వాన వారికి కన్నీటిని మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్‌టిసి బస్‌స్టేషన్, ఎన్‌హెచ్ 16 సర్వీస్ రోడ్ పూర్తిగా నీటితో నిండి చెరువులను తలపించాయి.

కిర్లంపూడిలో తోట వాణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని జగపతినగరం గ్రామంలని చిల్లంగిలో వైసిపి జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి, కోడలు శ్రీనిధి ప్రచారం నిర్వహించారు. బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందించారు. ప్రస్తుతం అమలౌతున్న సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోసారి రాష్ట్రంలో జగన్ సిఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట నరసింహంను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోట అయ్యన్న, తోట బాబ్జీ, వేగి రామకృష్ణ, వేగి సాంబశివ, పీలా సుబ్రమణ్యం పాల్గొన్నారు.

సత్యదేవుని ప్రతిరూప ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం జాతీయ రహదారి పక్కన రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సత్యదేవుని ప్రతిరూప ఆలయంలో విగ్రహాలకు దాతలు లక్ష రూపాయలు విరాళం అందించారు. బుధవారం కాకినాడ జెఎన్‌టియు ప్రొఫెసర్ లింగంగుంట సుమలత, నిడిగట్ల ఉదయ శంకర్ దీనికి సంబంధించిన డిడిని దేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్ కు అందజేశారు.



దాతల నుంచి డిడిని తీసుకుంటున్న ఇఒ

ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకే కూటమి: యనమల

ప్రజాశక్తి - కోటనందూరు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. బుధవారం తుని మండ లంలోని తేటగుంట టిడిపి కార్యా లయంలో తుని మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్, వైసిపి నాయకురాలు కుసుమంచి శోభారాణి, ఆమె భర్త సత్యనారాయణ తమ అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి యనమల రామకృష్ణుడుతోపాటు, టిడిపి తుని నియోజకవర్గ అభ్యర్థి యనమల దివ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని విమర్శించారు. నిత్యవసరం వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్యుల జీవితాలు నాశనం అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో తిరిగి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకే టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని అన్నారు. జగన్ రాక్షస పరిపాలన ముగింపు పలకాలంటే కొత్త, పాత నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యత కావలసిన అవసరం ఆసన్నమైందని అన్నారు. తునిలో టిడిపికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చి యనమల దివ్యని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వెంకటేష్, ఈనిగంటి సత్యనారాయణ, దంతులూరి చిరంజీవ రాజు అంకమ్మరెడ్డి బుల్లిబాబు, గాడి రాజబాబు, చింతమనేడు అబ్బాయి పాల్గొన్నారు.



మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులకు ఆహ్వానిస్తున్న యనమల

22న విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - కాజులూరు

ఈ నెల 22న మండలంలోని 33/11కెవి గొల్లపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఇఇ జి.ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలను నివారించే మరమ్మతుల నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. 33/11కెవి గొల్లపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని 11కెవి ఇండస్ట్రియల్ పరిధిలో ఉన్న అన్ని ఇండస్ట్రీస్ మరియు ఆక్వా ఏరియాలు, 11కెవి ఆర్యవటం హెడ్ క్వార్టర్స్ ఫీడర్ పరిధిలోని గ్రామాలైన గొల్లపాలెం, ఆర్యావటం, 11కెవి శీల ఫీడర్ పరిధిలో ఉన్న శీల, మొగలిపాలెం, శలపాక, తణుకువాడా, మంజేరు, శీల్లంక, ఒంటితాడి, కాజూలూరు పరిధిలో 33 కెవి కోస్టల్ ఆక్వా, కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం, 11 కెవి ఇండస్ట్రియల్ పరిధిలోని అన్ని ఇండస్ట్రియల్, ఆక్వా ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఓటుకు గుర్తింపు కార్డు తప్పనిసరి

ప్రజాశక్తి - కాకినాడ

2024 ఎన్నికల్లో ఏదో ఒక ప్రభుత్వ గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కృతికాశుక్లా తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ ఓ ప్రకటనను విడుదల చేశారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఎపిక్ కార్డును చూపించి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎపిక్ కార్డులు రాలేనిపక్షంలో ఎన్నికల జాబితాలో పేర్లు నమోదైన ఓటర్లు 12 రకాల ఇతర గుర్తింపు కార్డులలో ఏదో ఒక కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆధార్ కార్డు, ఎంఎన్‌ఆర్ఇజిఎ జాబు కార్డు, బ్యాంకులు లేదా పోస్ట్ ఆఫీసులు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ పుస్తకాలు(పాస్ బుక్), కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఇ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఇండియన్ పాస్ పోర్టు, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీ, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలకు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన దివ్యాంగుల గుర్తింపు కార్డుల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని అన్నారు.

ఎన్నికల ప్రచారాలు..చేరికలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు మండలాల్లో టిడిపి, జనసేన అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. **పెద్దాపురం** స్థానిక శివాలయం వీధిలో వైసిపికి చెందిన విశ్వనాథం సత్య పరదేశి ఆధ్వర్యంలో పలువురు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారిని ఎంఎల్‌ఎ చినరాజప్ప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎన్.రంగనాగ్, కె.వెంకట శ్రీనివాసరావు, ఆర్.సత్య నారాయణ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక 17వ వార్డుకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారికి టిడిపి నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి జి.బుజ్జి, ఎంపిటిసి సభ్యులు కె.బాబ్జి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక జగన్నాధపురంలోని మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు స్వగృహంలో 28వ డివిజన్ కు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. **కాజులూరు** మండలంలోని తనుమల్ల గ్రామంలో సర్పంచ్ పోతుల భవాని ఆధ్వర్యంలో నలుగురు వార్డు సభ్యులు, స్థానికులు టిడిపిలో చేరారు. వీరికి టిడిపి నియోజకవర్గ అభ్యర్థి సుభాష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో నాయకులు పి.బాబ్జి, ఎంపిటిసి సభ్యులు సూరిబాబు, మాజీ సర్పంచ్‌లు ఆర్.శ్రీనివాసరావు, వి.వీర బ్రహ్మం, పంచాయతీ వార్డు సభ్యులు దుర్గమ్మ, అన్నవరం, సత్య నారాయణ పాల్గొన్నారు. **తాళ్లరేవు** కోరంగి పంచాయతీ చిన బొడ్డు వెంకటాయ పాలెంలో దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు వి.వీరబాబు, పి.రామలక్ష్మి, టి.లక్ష్మణరావు పాల్గొన్నారు. అలాగే గాడిమొగ పంచాయతీకి చెందిన బాబానగరం, గోపాలపురంకు చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. **జగ్గంపేట** ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు ముఖ్య అనుచరుడు, వైసిపి మండల సచివాలయ మాజీ కన్వీనర్ బోధ శివకుమార్ టిడిపిలో చేరారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సమక్షంలో శివకుమార్‌తోపాటు, రామవరం గ్రామానికి చెందిన కాపువరపు గంగాధర్ తన అనుచరులతో కలిసి వైసిపికి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. **కరప** అడివిపూడిలో జనసేన నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంత లక్ష్మి, సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

'లలితా' యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

శ్రీ లలిత రైస్‌మిల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. శ్రీ లలిత ఎంటర్‌ప్రైజెస్ ఇండస్ట్రీలో బుధవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో పరిశ్రమ లోపల లోడ్ చేసి ఉన్న లారీని రివర్స్ చేస్తూ ఉండగా అక్కడే నిల్చున్న ఇద్దరు మహిళా కార్మికులపైకి లారీ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే వారు మృతి చెందారని తెలిపారు. ఈ ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, లలితా పరిశ్రమలో సంవత్సరాల తరబడి భద్రతా చర్యలపై ఎటువంటి తనిఖీలు అధికారులు, జిల్లా యంత్రాంగం నిర్వహించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని విమర్శించారు. తక్షణం చనిపోయిన మహిళా కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, భద్రత చర్యల పట్ల నిర్లక్ష్యం వహించిన లలిత రైస్ మిల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ లేబర్ కమిషనర్‌కి, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వారికి సామాజిక మాధ్యమం ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చంద్రబాబు, అమిత్ షా టిక్ పెట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పవన్ కల్యాణ్ ఎంఎల్‌ఎగా పోటీ చేయాలంటే చంద్రబాబుది, ఎంపీగా పోటీ చేయాలంటే అమిత్ షా టిక్ పెట్టాలని కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఇది పవన్ కల్యాణ్ ఖర్మ అనాలా, లేక రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అనాలా? అని వ్యాఖ్యానించారు. బుధవారం కాకినాడలో జరిగిన విలేకరుల సమావేశంలో ద్వారంపూడి మాట్లాడారు. పవన్ కల్యాణ్ పిఠాపురం వెళ్లడం వెనుక పెద్ద ప్రణాళికే ఉందని అన్నారు. తన సామాజికవర్గం వాళ్లు పిఠాపురంలో ఎక్కువమంది ఉన్నారనే అక్కడ్నించి బరిలో దిగుతున్నారని, కానీ వాళ్లే పవన్ కల్యాణ్ ను ఓడిస్తారని అన్నారు. ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నా ఆయన ఇతరుల నియంత్రణలో ఉన్నారని విమర్శించారు. వైసిపి అభ్యర్థిని గెలిపించేందుకు తమ పార్టీ క్యాడర్ అంతా సిద్ధంగా ఉందన్నారు. పవన్ కల్యాణ్ పై ప్రజలకు నమ్మకం లేదన్నారు.

కేంద్ర పోలీసు బలగాల కవాతు

ప్రజాశక్తి - తాళ్లరేవు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర పోలీసు బలగాలు కవాతును నిర్వహించాయి. బుధవారం మండలంలోని గాడిమొగ, పెదవలసల ప్రాంతాల్లో నిర్వహించిన కవాతులో సిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ప్రజల్లో ధైర్యం నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

బెట్టు వీడిన 'గోలి'

ప్రజాశక్తి - సామర్లకోట

గత కొంతకాలంగా అసమ్మతితో ఉన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావు చౌదరి, మాజీ కౌన్సిలర్ కాళ్ళ లక్ష్మీనారయణలు బెట్టు వీడారు. బుధవారం కాకినాడ వైసిపి కార్యాలయంలో వైసిపి కాకినాడ పార్లమెంటు నియోజక వర్గ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గం అభ్యర్థి దవులూరి దొరబాబులను వారు మర్యాద పూర్వకంగా కలిసి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని సునీల్, దొరబాబులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాన్‌మోసెస్, పట్టణ వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ పాగా సురేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ సత్య నారాయణ పాల్గొన్నారు.

కూలింగ్ వాటర్ యంత్రాల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం


మండలంలోని కాండ్రకోట నూకాలమ్మ దేవాలయానికి కూలింగ్ వాటర్ మిషన్‌ను దాత అందచేశారు. దేవాలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం దాత గుణ్ణం చంద్రమౌళి రెండు కూలింగ్ వాటర్ మిషన్లు అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి టివి.సూర్యనారాయణ తెలిపారు. త్వరలో ప్రారంభమయ్యే అమ్మవారి జాతర సందర్భంగా వచ్చే యాత్రికుల దాహం తీర్చేందుకు ఈ మిషన్లు ఎంతో దోహదపడతాయన్నారు.

నేడు టిడిపి - జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక పూర్ణ కళ్యాణ మండపంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు టిడిపి, జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ కారక్రమం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన ఇన్‌ఛార్ తుమ్మల బాబు ఉమ్మడిగా ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు.

కార్టూన్ 'నిజం'



ఆదిత్య డిగ్రీ విద్యార్థుల పారిశ్రామిక పర్యటన



విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద ఆదిత్య విద్యార్థులు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారం సందర్శించారు. ఈ పర్యటనలో కర్మాగారానికి చెందిన ట్రైనర్స్ గణేష్‌బాబు, పవన్, ఆరిఫ్‌ల పర్యవేక్షణలో, ప్రొడక్షన్, ఫైనాన్సు, మార్కెటింగ్, హెచ్‌ఆర్ మేనేజర్లతో విద్యార్థులు మాట్లాడి అనేక విషయాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కామర్స్ విభాగం అధ్యాపకులు పి.నరసింహారావు పారిశ్రామిక యాత్రను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నట్లు కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడుతూ ఇలాంటి పారిశ్రామిక యాత్రల వల్ల విద్యార్థులలో విజ్ఞానంతోపాటు, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ఈ పర్యటనను నిర్వహించిన కామర్స్ విభాగం హెచ్ఒడి డాక్టర్ ఆన్సర్ అలీ, విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి అభినందించారు.

అల్ట్రాటెక్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ల్యాబ్ ప్రారంభం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 'సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ల్యాబ్'ను ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ ప్రయివేట్ లిమిటెడ్ సౌత్ జోన్ టెక్నికల్ హెడ్ కె.వెంకట్రామన్, రీజినల్ మార్కెటింగ్ హెడ్.రాజేశ్వరి రామన్, టెరిటరీ సేల్స్ హెడ్ ఇంజనీర్ షేక్.అబ్దుల్ రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. అత్యాధునిక ల్యాబ్ విద్యార్థులకు అభ్యాస అనుభవాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లో అత్యాధునిక సౌకర్యాలు మరియు పరికరాలను ప్రదర్శించారు. ఈ ల్యాబ్ ఆవిష్కరణలు పరిశోధనల కేంద్రంగా ఉంటుందని, విద్యార్థులు, అధ్యాపకులు పరిశ్రమలకు ప్రయోజనం చేకూర్చాలని డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి సూచించారు.

నేరాలు ఘోరాలు

రైలు ట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట అయిదు తూముల సమీపం లోని సమీపంలో అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద పిఠాపురం ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం స్థానికులు గుర్తించారు. ఈ మృతదేహం రెండుగా చీలిపోయి ఉండడంతో, ఆత్మహత్య లేక రైలు నుంచి ప్రమాదవ శాత్తు పడి మృతి చెందాడా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రమాదం తెల్లవారుజామున జరిగి ఉంటుందని భావిస్తున్నారు. కాగా స్థానికులు ఈ మృతదేహం సమాచారం ను సామర్లకోట రైల్వే స్టేషన్ ఆర్‌పిఎఫ్ పోలీసులకు వివరాలు అందజేశారు. కాగా మృతుని వివరాలు, మృతికి కారణం పూర్తిగా తెలియాల్సి ఉంది.

సారా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - కడియం

కడియం సిఐ బి.తులసీధర్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ బి.ఎన్.దుర్గాప్రసాద్, టి.కృష్ణసాయి సిబ్బందితో కలిసి మండలంలోని దుళ్లలో వేర్వేరు ప్రాంతాల్లో బుధవారం దాడులు నిర్వహించి సారా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. వేములూరు వెంకట్రావు, కళ్లెం కాంతారావులను అరెస్టు చేసి వారి నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని సిఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరపరిచినట్లు ఆయన తెలిపారు.

5 డొమెస్టిక్ సిలెండర్లు స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

పట్టణంలోని నారాయణపురంలో బుధవారం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయీస్ అధికారులు దాడులు నిర్వహించారు. 'రుచి కర్రీ పాయింట్ అండ్ కేటరింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న ఐదు డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. యజమాని ఎన్.సుబ్బలక్ష్మిపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కారు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం రాజావైరి గ్రామం వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యానాం నుంచి కోటిపల్లి వైపు వస్తున్న కారు అదుపుతప్పింది. స్థానికులు ఏర్పాటుచేసిన ఫెన్సింగ్‌ను ఢీకొనడంతో కాల్వ చివరికి వెళ్లి ఆగిపోయింది. దీంతో గ్రామస్తులు కారును బయటకు తీశారు. దెబ్బతిన్న ఫెన్సింగ్‌ను పునరుద్ధరించాలని కారు యజమానిని కోరారు.

బంగారం చోరీ చేసిన వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఇంటిలోకి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు నగలు దొంగిలించిన వ్యక్తికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం..ఈనెల 12న మండలంలోని ర్యాలీ గ్రామంలో చెందిన మిద్దె భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ఇంటికి తాళాలు వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. వారు గదిలోకి వెళ్లి చూసేసరికి బీరువాలో ఉండాల్సిన 32 గ్రాముల బంగారం వస్తువులు లేకపోవడంతో భాగ్యలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్‌ఐ ఎస్.శ్రీనివాసు దర్యాప్తు చేశారు. గ్రామానికి చెందిన వెంకటాపు పల్లపురాజుని అనుమానితునిగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించి అతని వద్ద నుంచి 32 గ్రాముల బంగారం రికవరీ చేసి కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరిచారు. నిందితునికి వెంకటాపు పల్లపురాజుకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

సారా తరలిస్తున్న వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సారాను విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా అతనికి రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ ఎస్ శ్రీనివాస్ తెలిపారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సారాను నిర్మూలించేందుకు డిఎస్‌పి కెవి.రమణ పర్యవేక్షణలో రావులపాలెం సీఐ శ్రీ రామ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్‌ఐ యస్. శ్రీనివాసు తను సిబ్బందితో మండలం గ్రామాలలో సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు ఈ దాడుల్లో పేరవరం గ్రామ శివారులో సారా తరలిస్తున్న గ్రామానికి చెందిన పాములు సత్తిబాబు ను అదుపులోకి తీసుకుని అతను వద్దనుంచి10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి , కొత్తపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

దంత సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి - సామర్లకోట

దంత సంరక్షణకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ ప్రవీణ అన్నారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ దంత ఆరోగ్య దినోత్సవాన్ని ఆసుపత్రి సూపరెంటెం డెంట్ డాక్టర్ అమల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ దంత సమస్యతో బాధపడుతున్న రోగులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. దంత సమస్య ఏమైనా ఉన్నట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్ ను సంప్రదించి సమస్యను పరిష్కరిం చుకోవాలన్నారు. లేదంటే పలు సమస్య వచ్చే ప్రమాదం ఉంటుందని అన్నారు. పలువురు దంత రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంటిపిల్లల వైద్యులు డాక్టర్ రమేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ సంతోషి లక్ష్మి, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ రాకేష్, డాక్టర్ కార్తీక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న వైద్యులు

టిడిపి ఎన్నికల సన్నాహక సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం సిటి నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ విధ్వంసకర, అవినీతి, అరాచక, డ్రగ్స్, గంజాయి, రౌడీ గుండాల పాలన నుంచి కాకినాడ నగరాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉందన్నారు. అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని గంజాయి నగరంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా మాత్రమే వైసిపి అరాచకాలను అడ్డుకోగల్గుతామని అన్నారు. అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తాజుద్దీన్, ఆప్పలకొండ పాల్గొన్నారు.

కేసిబిఎస్ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు

ప్రజాశక్తి - కాకినాడ

ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కెసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక సూర్య కళామందిరంలోని కెవిఆర్‌కె ఆడిటోరియంలో సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. మేనేజర్ చీమలకొండ గంగాధరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆడిటర్ పి.సుబ్రహ్మణ్యం సభ్యుల ఇన్ కమ్‌టాక్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోసూరి మాట్లాడుతూ సభ్యుల ఆదరాభిమానాలతో ఇటీవలే శతాబ్ది ఉత్సవాలను ఏడాది పాటు వేడుకగా జరుపుకున్నామన్నారు. ప్రతి నెల వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కెసిబిఎస్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో కెసిబిఎస్ ప్రధాన కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీ ప్రసాద్ లావణ్య, ముత్తా మధు, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, ముమ్మిడి వెంకటరమణ, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి

అధిక రక్తపోటుతో బ్రెయిన్ స్ట్రోక్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అధిక రక్తపోటుతో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉందని పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ అన్నారు. బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రక్తం సరఫరా చేసే నాళాల్లో అడ్డంకులు, రక్తం సరిగా సరఫరా కాకపోవడం, రక్తనాళాల గోడలు దెబ్బ తినడం, రక్తస్రావం వంటి కారణాలవల్ల బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన 4 గంటలలోపు చికిత్స అందించాలని అన్నారు. రత్నప్రసాద్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కుమార్ యాదవ్

పరీక్షాకేంద్రం వద్ద మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద ఆయా విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. యానాం రీజెన్సీ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంప్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం వాలంటీర్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాలలో 'మహిళల విద్య- సాధికారత' అనే అంశంపై సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో అధ్యాపకురాలు దుర్గాదేవి, దుర్గామణి మాట్లాడారు. ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్, 50 మంది వాలంటీర్లు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సరిల వీరకుమార్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరులో వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 24వ తేదీ వరకూ జరిగే ఉత్సవాల్లో స్వామికి వివిధ రకాల పూజలు జరగనున్నాయి. బుధవారం జరిగిన ఉత్సవాలలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని ఆలయం ఎదురుగా ఉన్న గజేంద్ర పుష్కరణలో స్నానం చేసి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తాళ్లూరి గ్రామం మఠం గోవింద నామస్మరణతో మారు మోగింది. వచ్చే భక్తుల సౌకర్యార్థం గ్రామ ప్రజలు ఇతర ప్రాంతాల భక్తుల సహాయ సహకారాలతో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. దేవదాయ శాఖ ఇఒ ఉండమట్ల సురేష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.


భక్తులలతో కిటకిటలాడుతున్న దేవాలయం

నోటి ఆరోగ్యమే శరీర ఆరోగ్యానికి దారి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నోటి ఆరోగ్యమే శరీర ఆరోగ్యానికి దారి చూపుతుందని డాక్టర్ రాష్ట్ర సిడిహెచ్ కన్వీనర్ డాక్టర్ అడ్డాల అన్నారు. బుధవారం స్థానిక ఎపిఐఐసి కాలనీలోని పిల్లలకు, తల్లిదండ్రులకు ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆదిత్య ఆధ్వర్యంలో దంతాల దినోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి, కాకినాడ

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ దంతాల దినోత్సవం జరిగింది. బుధవారం కాకినాడ జిజిహెచ్‌లోని 1000 మంది రోగులకు టూత్ పేస్ట్, టూత్ బ్రష్, టంగ్ క్లీనర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ విలాస్ అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపల్ పివి.నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం యూనిట్ కో -ఆర్డినేటర్ బికె.విద్యాసాగర్, 48 మంది ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంఆ విద్యార్థులు దంతాల యొక్క విలువ, వాటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోగులకు వివరించారు.ఈ సందర్భంగా జిజిహెచ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ అనురాధకు ఎన్ఎస్ఎస్ యూనిట్ ధన్యవాదాలు తెలిపారు.

వడ్లమూరులో ప్రముఖుల పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూరు గ్రామంలో బుధవారం జరిగిన విజయ దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠలో వైసిపి పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు చలమలశెట్టి సునీల్, దవులూరి దొరబాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సామర్లకోట జడ్‌పిటిసి సభ్యులు ఎలిశెట్టి నరేష్, పెద్దాపురం వైస్ ఎంపిపి మిరియాల రాజా, వైసిపి నాయకులు కంటే వీరరాఘవరావు, గోపు మురళి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆదిత్యలో 22, 23 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. 'మెటీరియల్స్ మరియు ఎనర్జీ సైన్స్' అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మొదటిరోజు జరిగే సదస్సులో తిరుచ్చి ఎన్ఐటి మెకానికల్ విభాగం ప్రొఫెసర్. డాక్టర్ వి.ఆనందాకృష్ణన్, రెండో రోజు సదస్సులో కాకినాడ జెఎన్‌టియు మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.గోపాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. సౌదీ అరేబియా నుంచి సన్ వే యూనివర్సిటీలో రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్.సైధర్ రెహ్మాన్ ఆన్‌లైన్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు.



ప్రకటన

శ్రీ రాజోలు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.42/2024

Between:

మండలీక (దేవరకొండ) శ్రీనివాసరావు S/o. లేటు లక్ష్మీనారాయణ, హిందూ, 63 సం॥ల వయస్సు, రిటైర్డ్ ఎంప్లాయ్, డోర్ నెం.8-3-825/5/2, ఫ్లాట్ నెం.1, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం-500073 ...ప్లెంటిఫ్

మరియు

Nil ...డిఫెండంట్

పై నెంబరు ఓ.ఎస్.లో ప్లెంటిఫ్ అయిన శ్రీనివాసరావు తన అసలు ఇంటిపేరు మండలీక. దేవరకొండ వారికి దత్తత అయినప్పటికినీ, మండలీక గానే కొనసాగినది. కావున మండలీక శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు ఒక్కరే అని డిక్లేర్ చెయ్యమని కోరినందున, శ్రీ కోర్టు వారు ఈ ప్రకటనకు ఆదేశించినారు. ఈ పై దావాలో ఎవరికైననూ ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల శ్రీ కోర్ట్ వారి ఎదుట ది.**03-04-2024**న ఉదయం 10.30 గం॥లకు మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యడల మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియ జేయడమైనది.

వాయిదా తేది: 03-04-2024

కూచి రాజేశ్వరశాస్త్రి,
ప్లెంటిఫ్ తరపున అడ్వకేట్,
అమలాపురం
రాజోలు
తేది:18-03-2024 సెల్: 95735 18029

గ్రామ పంచాయతీ కార్యాలయము - వలసపాకల

 రి.క.నెం. 36/2023-24 **టెండరు నోటీసు** తేది:20-03-2024

కాకినాడ రూరల్ మండలం, వలసపాకల గ్రామపంచాయితీకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరములో గ్రామపంచాయితీ నిధులతో ఈ దిగువ తెలిపిన విధంగా అవసరమైన కాంట్రాక్టు పద్ధతిపై పారిశుద్య కార్మికుల సేవలు చేయుటకు, మరియు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్య పనిముట్లు, పబ్లిక్ హెల్త్ కలరా మందులు, స్టేషనరీ అండ్ బుక్స్ & ఫారమ్స్ మరియు ఎలక్ట్రికల్ విడి భాగములు వగైరా సప్లయి కొరకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది.27-03-2024 బుధవారము మధ్యాహ్నం 3:00 గంటల వరకు తీసుకొనబడి, అదే రోజు మధ్యాహ్నం 5:00 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లు దాఖలా చేయుటకు చెల్లించవలసిన ధరావత్తు పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయితీ, వలసపాకల వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డిలు /MR ద్వారా గాని చెల్లించి, చెల్లించిన రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది.26-03-2024వ తేది సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యుళ్ళు రేటు, టెండరు షరతులు, ఇతర వివరములు ఈ కార్యాలయం పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవలెను. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును మరియు ఎట్టికారణము చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దుపరుచుటకు గాని పంచాయితీ కార్యదర్శివారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	టెండరు కాల పరిమితి	వివరములు	చెల్లించవలసిన టెండరు ధరావత్తు (మనిషి ఒక్కింటికి)
1.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు శానిటరీ మేస్త్రి సేవలు -2	100/-
2.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు PWS ఆపరేటర్ సేవలు -2	100/-
3.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు లైబ్రరియన్ సేవలు -1	100/-
4.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు ఆఫీస్ సబార్డినేట్ సేవలు -1	100/-
5.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు నైట్ వాచ్‌మెన్ సేవలు -1	100/-
6.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు నైట్ ఎలక్ట్రీషియన్ సేవలు -1	100/-
7.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు కంప్యూటర్ ఆపరేటర్ సేవలు -1	100/-
8.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు ట్రాక్టర్ డ్రైవర్ సేవలు -2	100/-
9.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు బరియల్ గ్రౌండ్ వాచ్‌మెన్ సేవలు-1	100/-
10.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు పారిశుద్ధ్య పని స్వీపర్ల సేవలు -25	100/-
11.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	క్లాప్ మిత్ర సేవలు -15	100/-
12.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై	500/-
13.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుధ్య పనిముట్ల సప్లై	500/-
14.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పబ్లిక్ హెల్త్ కలరా మందులు (బ్లీచింగ్, ముగ్గు, పినాయిల్, దోమల మందులు వగైరా)	500/-
15.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	స్టేషనరీ, బుక్స్ అండ్ ఫారములు సప్లై కొరకు	500/-
16.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రికల్ సామానులు, LED లైట్లు విడి భాగములు, LED లైట్లు ఫిట్టింగులు సప్లై	500/-

పైన పట్టిక నందు తెలిపిన సేవలకు మరియు వివిధ సామానుల సప్లై కొరకు టెండర్లు కోరడమైనది.

సం/- **పంచాయతీ కార్యదర్శి**
గ్రామ పంచాయితీ, వలసపాకల, కాకినాడ రూరల్ మండలం

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

ట్రాన్స్‌ఫర్ ఓ.పి. నెం. 126/2023

పార్టీలు:
అల్లిపల్లి నూకరత్న విజయకుమారి **-పిటీషనరు**
మరియు
నీలపల్లి ఉదయ భాస్కర్ & వగైరా **-రెస్పాండెంట్లు**

3. పుట్ట (గంటిపల్లి) రామ, (భర్త) పుట్ట వెంకట హరికిషోర్, డోరు నెం. 48-4-22/10, గోగుదానయ్య పేట, జగన్నాయక్‌పూర్, కాకినాడ, కాకినాడ జిల్లా.

పై పిటీషనరు మీ పై కాకినాడ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గల ఐ.ఏ. నెం. 249/2017, ఓ.యస్. నెం. 533/2016 దావా గ్రంధమును కాకినాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయమని దాఖలు చేసిన పై పిటీషను మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 27-03-2024వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది. 27-03-2024వ సం॥రం తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలియపర్చుకోగలరు. లేని యెడల పై పిటీషను మీకు పరోక్షమగును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపు అడ్వకేట్
డోరునెం. 86-11-11/1, వాడ్రేవునగర్
తిలక్‌రోడ్డు, రాజమహేంద్రవరం

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, ఇరుసుమండ, జగ్గన్నతోట, డోర్ నెం. 3-107 రు లో నివాసముంటున్నాను. ది. 11-02-2024వ తేదీన నేను పాస్‌పోర్టు నెంబరు **R5895084** ను జిరాక్స్ తీయించుకొనేందుకు జగ్గన్నతోట నుండి ముక్కామల వెళుతుండగా దారిలో పడిపోయినది. దయచేసి నా పాస్‌పోర్టు దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు పంప కోరుచున్నాను.

కోట లలితకుమారి
భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం. 3-107 జగ్గన్నతోట, ఇరుసుమండ, అంబాజీపేట మండలం
సెల్: 9000048690

ప్రకటన


కీ॥శే॥ గ్రంధి పద్మావతి (లేటు)

ముమ్మిడివరం మండలం, ముమ్మిడివరం నగర పంచాయతి, డోర్ నెం. 8-107, గ్రంధివారి వీధి కాపురస్తురాలు గ్రంధి పద్మావతి (లేటు), భర్త: వెంకటేశ్వరరావు ల కుమారుడు గ్రంధి సుబ్రమణ్య శివప్రసాద్ వ్రాయించి ఇచ్చిన ప్రకటన.

నా తల్లి గ్రంధి పద్మావతి (లేటు), ముమ్మిడివరం నగర పంచాయతి పరిధిలోని మా ఇంటి వద్ద ది. 17-01-2022 సం॥లో మరణించారు. వీరి మరణం నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: గ్రంధి సుబ్రమణ్య శివప్రసాద్
తండ్రి: వెంకటేశ్వరరావు, డోర్ నెం. 8-107 గ్రంధివారి వీధి, ముమ్మిడివరం నగర పంచాయతి ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 98496 27093

మహారాజశ్రీ రాజమండ్రి 5వ అదనపు డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో

గార్డియన్ ఓ.పి. నెం. 20/2024

ఇన్ ది మేటర్ ఆఫ్ మైనర్ మార్గన వీరమణి సాయి జాహ్నవి, తండ్రి: దుర్గాప్రసాద్, హిందు, వయస్సు 15 సం॥లు, రెసిడెంట్ ఆఫ్ డోరు నెం. 1-192, సాదుపేట, దివాన్‌చెరువు, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.

బిట్వీన్:
మార్గన వెంకటలక్ష్మి **-పిటీషనరు**
మరియు
Nil **-రెస్పాండెంట్లు**

పైన తెలిపిన గార్డియన్ ఓ.పి.లో తెలిపిన పిటిషనరు మార్గన వీరమణి సాయి జాహ్నవి, తండ్రి: దుర్గాప్రసాద్, మైనరు అయినందున మార్గన వీరమణి సాయి జాహ్నవి గారిని గార్డియన్‌గా నియమించి మైనరు ఆస్తిని అమ్ముటకు పై తెలిపిన పిటిషనరు తనను గార్డియన్‌గా నియమించవలసినదిగా కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు.

పై తెలిపిన గార్డియన్ ఓ.పి.లో కోర్టు వారు పై తెలిపిన పిటిషన్‌ను మార్గన వీరమణి సాయి జాహ్నవి గారికి గార్డియన్‌గా నియమించుటకు మైనరు ఆస్తులను అమ్ముటకు ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల సదరు వ్యక్తులు **ది. 26-03-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరయి వారి అభ్యంతరములు తెలియజేయవలసినదిగా యావన్మందికి తెలియజేయడమైనది. ఏవిధమైన అభ్యంతరములు రాని యెడల శ్రీ కోర్టు వారు పై తెలిపిన పిటిషనర్‌ను మార్గన వీరమణి సాయి జాహ్నవి గారికి గార్డియన్‌గా నియమించి మైనరు ఆస్తులను అమ్ముటకు పిటిషనరుకు పర్మిషన్ ఇచ్చెదరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మైనరు యొక్క ఆస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామపంచాయతీకి చెందిన పాలచర్ల గ్రామం తాలూకు రి.స. నెం. 177/2, 302/2రు, ఫ్లాట్ నెం. 1 & 2, 321 గ॥లో దక్షిణలో 165 గజములు డోరు నెం. 1-1, RCC Roofed Building. **తూర్పు:** ప్లాటు నెం.2 రులోని స్థలము. **దక్షిణం:** కొమ్ము ఆనందం వగైరాల భూమి. **పడమర:** రోడ్డు. **ఉత్తరం:** మార్గన సాయిరామ్‌కు చెందిన ఆస్తి.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.మురళీ శ్రీధరబాబు (EMS Babu)
అడ్వకేటు, డో.నెం. 75-7-34
సూర్యోదయ టవర్స్,
గాంధీపురం-2, రాజమండ్రి
రాజమండ్రి
19-3-24

గ్రామ పంచాయతీ కార్యాలయము - ఇంద్రపాలెం

రి.క.నెం. 36/2023-24 **టెండరు నోటీసు** తేది:20-03-2024

కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామపంచాయితీకు సంబంధించి 2024-2025 ఆర్థిక సంవత్సరములో గ్రామపంచాయితీ నిధులతో ఈ దిగువ తెలిపిన విధంగా అవసరమైన కాంట్రాక్టు పద్ధతిపై పారిశుద్య కార్మికుల సేవలు చేయుటకు, మరియు రక్షిత మంచినీరు, పారిశుద్ధ్య పనిముట్లు, పబ్లిక్ హెల్త్ కలరా మందులు, స్టేషనరీ అండ్ బుక్స్ & ఫారమ్స్ మరియు ఎలక్ట్రికల్ విడి భాగములు వగైరా సప్లయి కొరకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గాని, లేదా వారి యొక్క అనుమతి పొందిన వారిచే గాని ది.27-03-2024 బుధవారము మధ్యాహ్నం 12:00 గంటల వరకు తీసుకొనబడి, అదే రోజు మధ్యాహ్నం 02:00 గంటలకు అప్పటికి హాజరైన టెండరు దార్ల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. సీల్డు టెండర్లు దాఖలా చేయుటకు చెల్లించవలసిన ధరావత్తు పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయితీ, ఇంద్రపాలెం వారి పేరున చెల్లుబాటు అగు విధముగా డి.డిలు /MR ద్వారా గాని చెల్లించి, చెల్లించిన రశీదును టెండరు షెడ్యూలునకు జతపరచి సీల్డు కవరు ద్వారా టెండరు సమర్పించవలెను. టెండరు షెడ్యూల్స్ ది.26-03-2024వ తేది సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును. పై నిబంధనలు పాటించని టెండర్లు మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షెడ్యుళ్ళు రేటు, టెండరు షరతులు, ఇతర వివరములు ఈ కార్యాలయం పనిచేయువేళలో వచ్చి తెలుసుకొనవలెను. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి బిల్లులు చెల్లించబడును మరియు ఎట్టికారణము చూపకుండానే టెండర్లను వాయిదా వేయుటకు గాని రద్దుపరుచుటకు గాని పంచాయితీ కార్యదర్శివారికి పూర్తి అధికారము గలదు.

వ.నెం.	టెండరు కాల పరిమితి	వివరములు	చెల్లించవలసిన టెండరు ధరావత్తు (మనిషి ఒక్కింటికి)
1.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు శానిటరీ మేస్త్రి సేవలు -2	100/-
2.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు PWS ఆపరేటర్ సేవలు -1	100/-
3.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు లైబ్రరియన్ సేవలు -1	100/-
4.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు కంప్యూటర్ ఆపరేటర్ సేవలు -1	100/-
5.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు బిల్ కలెక్టర్ సేవలు -2	100/-
6.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు డ్రైన్ క్లీనర్ సేవలు -3	100/-
7.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు పారిశుధ్య పని స్వీపర్ల సేవలు -26	100/-
8.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు ఎద్దు సప్లై దారు సేవలు -1	100/-
9.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు కార్టు డ్రైవర్ సేవలు -1	100/-
10.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు ట్రాక్టర్ డ్రైవర్ సేవలు -2	100/-
11.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	కాంట్రాక్టు బరియల్ గ్రౌండ్ వాచ్‌మెన్ సేవలు -1	100/-
12.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	రక్షిత మంచినీరు సరఫరా విడిభాగములు సప్లై	500/-
13.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పారిశుధ్య పనిముట్ల సప్లై	500/-
14.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	పబ్లిక్ హెల్త్ కలరా మందులు (బ్లీచింగ్, ముగ్గు, పినాయిల్, దోమల మందులు వగైరా)	500/-
15.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	స్టేషనరీ, బుక్స్ అండ్ ఫారములు సప్లై కొరకు	500/-
16.	01-04-2024 నుండి 31-03-2025 వరకు	ఎలక్ట్రికల్ సామానులు, LED లైట్లు విడి భాగములు, LED లైట్లు ఫిట్టింగులు సప్లై	500/-

పైన పట్టిక నందు తెలిపిన సేవలకు మరియు వివిధ సామానుల సప్లై కొరకు టెండర్లు కోరడమైనది.

సం/- **పంచాయతీ కార్యదర్శి**
గ్రామ పంచాయితీ, ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం

ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఒరిజినల్ కార్డు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణంకు చెందిన రాయుడు చిన్న గార్కి చెందిన **Regd. No. A1333567** నెంబరు గల ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఒరిజినల్ కార్డు కొవ్వూరులో మా ఇంటి నుండి LIC ఆఫీసు ఎదురుగా ఉన్న జిరాక్స్ నిమిత్తం తీయించుకొనుటకు వెళ్ళే సమయంలో మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్సుకు అందించగలరు అని కోరుచున్నాము.

ఇట్లు: రాయుడు చిన్నా, C/o. జె.భార్గవి, డోర్ నెం. 4-3-104, Near KGM School, లాయర్స్ కాలనీ, కొవ్వూరు, కొవ్వూరు మండలం పిన్: 534350, తూర్పుగోదావరి జిల్లా (ఎ.పి), సెల్: 7036688518

గ్రామపంచాయితీ కార్యాలయము - తాటిపాక

రి.క.నెం. టెండర్స్/10/2024 **టెండరు ప్రకటన** తేది.20-03-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు మండలము, తాటిపాక గ్రామపంచాయతీనకు ఈ దిగువ నుదహరించిన సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ది. 26-03-2024 సం॥ ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం గం॥ 3.00ల వరకు మాత్రమే సీల్డు టెండర్లు తీసుకొనబడును. తదుపరి ఏవిధమైన టెండర్లు స్వీకరించబడవు. అదేరోజు మ॥ గం॥ 3.30లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీల్డు టెండర్లు తెరవబడును. టెండర్ దాఖల చేయగోరువారు ఈదిగువ చూపిన విధముగా ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది టెండరునకు జతపర్చవలెను. ధరావత్తు కట్టని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములకై కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

వ.నెం.	వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	ప్రజారోగ్య సామాగ్రి	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/-
2.	కార్యాలయ స్టేషనరీ	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/-
3.	పుస్తకములు & ఫారములు	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/-
4.	ఆర్.డబ్ల్యూ.యస్.పైపులైను రిపేర్స్	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు	1000/-

గమనిక: పంచాయితీ సాధారణ నిధుల నిల్వలను బట్టి ప్రాధాన్యత క్రమములో చెల్లింపులు జరుపబడును.

సం/- **పి.పూర్ణచంద్రరావు (రాంబాబు)**
కార్యదర్శి, గ్రామ పంచాయతి, తాటిపాక
రాజోలు మండలం

సం/- **కె.రత్నమాల**
సర్పంచ్, గ్రామపంచాయతి, తాటిపాక
రాజోలు మండలం